
కవిత్వం
ఈ నేల
వెన్నెల కాయనీ

# కవితల వరుస


| | | | |
|---|---|---|---|
| 1 | అమ్మంగి వేణుగోపాల్ | సకలజనుడు | 13 |
| 2 | అందోజు పరమాత్మ | నన్ను మా యింటికి చేర్చండి | 15 |
| 3 | అయిల సైదాచారి | పరిమళం: మానవుడి హత్య... | 18 |
| 4 | ఆశారాజు | మరో అధ్యాయం | 21 |
| 5 | ఎస్.సి. ధర్మాచార్యులు | ఇది కవితేనా? | 24 |
| 6 | ఎలనాగ | నానావిధ నివేదన | 26 |
| 7 | డా.ఎస్. రఘు | నాందీ గీతం | 29 |
| 8 | ఎస్వీ రఘువీర్ ప్రతాప్ | అమ్మలేని దీపావళి... | 31 |
| 9 | ఎస్వీ సత్యనారాయణ | పుత్రాగ్రహం | 33 |
| 10 | ఎస్.హరగోపాల్ | జాడ | 36 |
| 11 | ఏనుగు నరసింహారెడ్డి | నిద్రనవ్వు | 38 |
| 12 | ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ | స్వప్నం | 40 |
| 13 | ఒబ్బని | గడ్డి బుఁగ | 42 |
| 14 | కందుకూరి శ్రీరాములు | శాంతరసం | 45 |
| 15 | డా. కాంచనపల్లి | ఒక కదల లేని నది | 47 |
| 16 | కాసుల ఆంజనేయులు | లయ తప్పని పద్యం | 49 |
| 17 | కాసుల ప్రతాపరెడ్డి | ముఢ్ ముఢ్ కే దేఖ్ | 51 |
| 18 | కాసుల లింగారెడ్డి | ఒక ఆకుపచ్చ కల ... | 53 |
| 19 | కె. విమల | నల్లమల్ల దారిలో | 55 |
| 20 | కె. విల్సన్‌రావు | వొంటరితనమంటే.., | 63 |
| 21 | కొండపల్లి నీహారిణి | అధిచేతన స్థితి | 65 |
| 22 | గాదె వెంకటేష్ | కుంట | 67 |
| 23 | గొట్టిపర్తి యాదగిరిరావు | మట్టి స్పర్శ | 69 |
| 24 | చింతపట్ల సుదర్శన్ | హైద్రాబాద్! హైద్రాబాద్!! | 71 |

| | | | |
|---|---|---|---|
| 25 | గద్వాల కిరణ్‌కుమారి | ఎలా న్యాయం చెయ్యాలి? | 75 |
| 26 | జి.రామకృష్ణ | చేపపిల్ల .. | 77 |
| 27 | జెల్ది విద్యాధరరావు | నీవెవరు? | 79 |
| 28 | తోటమళ్ళ వెంకటి | పూలపర్వం | 81 |
| 29 | దాసరాజు రామారావు | అమ్మాయి వెళుతోంది | 82 |
| 30 | దాసోజు కృష్ణమాచార్య | కాట గలసిన జాడ కావాలి.... | 85 |
| 31 | దాసోజు లలిత | బుసి కూసాలు.. | 88 |
| 32 | డా. ద్యావనపల్లి సత్యనారాయణ | 'పాప'ం | 91 |
| 33 | నందిని సిధారెడ్డి | రంగుల జీవి | 93 |
| 34 | నాళేశ్వరం శంకరం | తొలి తెలుగు జీవనది | 95 |
| 35 | పొన్నం రాజయ్య గౌడ్ | తొలకరి... | 97 |
| 36 | బొణాల ప్రకాష్ | మహారాజు.... | 99 |
| 37 | మండల స్వామి | ఉక్కు పిడికిళ్ళు | 100 |
| 38 | మడిపల్లి రాజ్‌కుమార్ | నల్లతుమ్మ.... | 102 |
| 39 | మోహన్ రుషి | వాళ్లు ఉన్నరు, మనం లేము | 105 |
| 40 | ఎం.నారాయణశర్మ | పరువం | 106 |
| 41 | యాకూబ్ | కవిత్వంతో మాటాముచ్చట | 107 |
| 42 | డా.రూప్‌కుమార్ డబ్బీకార్ | సగం తెరిచిన కిటికీ... | 110 |
| 43 | రేడియమ్ | తడి గుండె కావాలి | 112 |
| 44 | లక్కరాజు దేవి | భగ్నమైన బతుకు చషకం... | 114 |
| 45 | డా. వి.ఆర్.శర్మ | ఈ నేల వెన్నెల కాయనీ | 115 |
| 46 | వేముగంటి మురళీకృష్ణ | ఆ కేఫ్ మూతవడ్డది | 117 |
| 47 | వై. శ్రీరాములు | నా నగరం ఒక నల్లగులాబి | 119 |
| 48 | సామిడి జగన్‌రెడ్డి | నల్లభూమి-వేదభూమి | 124 |

అందోజు పరమాత్మ

# నన్ను మా యింటికి చేర్చండి

అంకుల్... నన్ను గర్తు పట్టారా...!
మా అమ్మ పాలస్తీనా ఒడిలో
నిన్నటిదాకా ఊయలలూగిన వాన్ని
యిజ్రాయిలీ యుద్ధభూతం గోళ్ళు తగిలి
ముఖం కాస్త చిట్లిపోయిందంతే...
నా గొంతును పోల్చుకోండంకుల్
నేను మీకు తప్పక గుర్తొస్తాను

నిన్ననే కదా అంకుల్
నా చూపుడు వేలు తెగ్గోసుకునీ
రెక్కలు విప్పిన శాంతి కపోతాలను
నా బడి గోడల నిండా చిత్రించాను
నా బడిగోడలు కూల్చి...
నన్నిట్లా చిద్రం చేశారంకుల్...

ఔనంకుల్...
తల తెగిన మొండాన్నే మాట్లాడుతున్నా
అద్దం లాంటి నా గాజా రోడ్ల మీద
నిన్నటి దాకా గోలీ కాయలాడిన వాన్ని
ఇవ్వాళ నెత్తుర్లోడుతూ భయపెడుతున్నాయ్
ప్లీజ్... నన్ను మా యింటికి చేర్చండంకుల్

ఎన్.సి. ధర్మాచార్యులు

# ఇది కవితేనా !!

నేను కవినేనా
అవును నేనే కవిని.
నాదీ కవితేనా?
అవును... నాదే కవిత
అక్షరక్షరానికీ అర్థం... నా కవితకు సొంతం...
పదాల గుంభనం – నాకు వరప్రసాదం
యుగం గురించి రాసా
యువతి సోయగం గురించి రాసా
జింక నక్కర కాయలా సాగే టీవీ సీరియళ్ళపై
గొలుసుకట్టు కవిత రాసా
ప్రబంధ కవుల జటిల పదభూయిష్ట
సుదీర్ఘ సమాసాల ప్రయోగాల మీదా రాసా...
వారకాంతలు... విటుల ఆకర్షణకై ప్రదర్శించు
హావభావ విన్యాసాలపై శృంగార కవిత రాసా...
నా కవితలను ఆస్వాదించలేని వారిని
కువిమర్శకులుగా తిడుతూ బూతు కవిత రాసా...
నా పెళ్ళాం గొప్పతనాన్ని వేనోళ్ళ శ్లాఘిస్తూ ...
అత్యుత్తమ కవిత రాసా
వలస బతుకుల మీదా...
జారుడు బల్ల మీదా
చోరుని పనితనం మీదా

ఎస్వీ సత్యనారాయణ

# పుత్రాగ్రహం

మీరే కదా మమ్మల్ని మరబొమ్మలుగా తీర్చిదిద్దారు
డాలర్లు రాల్చే కల్పవృక్షాలుగా కలగన్నారు –
మాన్యులైన తల్లిదండ్రులారా!
మమ్మల్ని హాయిగా ఆడుకోనిచ్చారా? పాడుకోనిచ్చారా?
స్వేచ్ఛగా తిరగనిచ్చారా? పెరగనిచ్చారా?
అసలు బాల్యమంటే ఏమిటో తెలుసా మాకు?
మేం పుట్టకముందే
మా పేర్లు పబ్లిక్‌స్కూల్లో నమోదైపోయాక
డబ్బాపాల మాతృత్వాన్నీ, చైల్డ్ కేర్ సెంటర్ల సంరక్షణనూ పొందిన మేం
నేరుగా రెసిడెన్షియల్ స్కూళ్లకు వెళ్లామే గానీ
మీ గుండెలపై పడుకుని సేదదీరామా?
మీ కమ్మని కబుర్లు వింటూ కలలు గన్నామా?
అనురాగం, ఆత్మీయత, మమత, మనసు వంటి పదాలు
మీ నిఘంటువుల్లో మాకు నేర్పించారా? –

చిన్నప్పట్నించీ ఎప్పటికప్పుడు ఏవేవో లక్ష్యాల్ని నిర్దేశిస్తూ
పాఠ్య ప్రణాళికల్ని మా మెదళ్ళపై రుద్దుతూ
గానుగెద్దులుగా తిప్పారే తప్ప
మా ఇష్టానిష్టాలనూ, అభిరుచులనూ పట్టించుకున్నారా?
అసలు మమ్మల్ని మనుషులుగా పరిగణించారా? –

## కందుకూరి శ్రీరాములు

# శాంతరసం

నవరసాల్లో ఏ రసం గొప్పదో కాని
నేను శాంతరసం గురించి
దాని తాత్వికత గొప్పతనం గురించి
చెప్పుతున్నాను

యుద్ధమంటే నాకిష్టమే!
పశుబలం ఉపయోగించి
నా పసిబలాన్ని ఓడిస్తారు
అందుకే మీతో యుద్ధం చేయటం
నాకిష్టం లేదు

శాంతి అనే మాట
మీ శాసనాల్లోనే లేదు
నా యుద్ధ లిపిని
నేనెందుకు తుడిచేసుకుంటాను!

పులి మాటు వేసి
జింకను ఎందుకు బలి తీసుకుంటుందో
యజమాని బుదగరిస్తూనే
కూలిని ఎందుకు బెదిరిస్తున్నాడో
ధనమదం ఆశ చూపిస్తూనే

కె. విమల

# నల్లమల దారిలో...

బొడ్డెమ్మ లేద్దం
బత్కమ్మ లాడుదం
రా బిడ్డా... అంట
మురిపెంగ పిల్సిన

ఊరికి ఉత్తరాన
ఉప్పొంగే
పచ్చ యేరు
తరగల్లో
మునిగి తేలే
బుడు బుంగ లోలె
నల్లమల కానల
బాట పట్టిన -

లొద్ది దాటంగనే
మద్దిమానుల వొనం
ఆప్యాయంగ
మొదళ్లు జరిపి
దారి జూపె -
ఎదురు పొద
ఎదుర్కోలు పలికె -

## గాదె వెంకటేష్

# కుంట

ఊరగుంట–బంధం కుంట – సాకరి కుంట
కారు కారుకు పంటకాన్వెల్ల దీస్తూ
వానా కాలమొచ్చిందంటే
ద్వీపకల్పం లా వుంటుండె మా వూరు

కుంట నిండితె చాలు
ఆలుగవతల పోరలు
ఇవుతల బుడుబుంగ పిట్టెలు
పిలుక జుట్టుతో తేలిన తుమ్మకొమ్మలు
మునిగిన లొట్టపీసు చెట్లు
దూప దీర్సుకునే కుంట కట్ట
కాగితపు పడవలతో కొలువు దీరిన
చిన్నపాటి షిప్పుయార్డు మా కుంట

పొద్దుగాళ్ళ ఊరిడీసిన మురికిని
రంగులద్దిన నీల్లని అలుముకొనేది
అలల అంచుకు సూర్యరశ్మిని అద్దిన
మెరుపుతీగెల ఓణేసుకొని
కట్టపొంటి పోతుంటే కన్నుగీటుతూ
టాంకుబండ్‌ను తలపిస్తుండే మా కుంట

## జి.రామకృష్ణ

# చేపపిల్ల

అమృతం దొరకని రాక్షసులు
మా చెరువు నీళ్లెత్తుకు పోయారు.
మీసాలు దువ్వుకున్న
చేప ఎముకల దువ్వెనలొదిలేసి
చేతులు దులుపుకున్నారు
చెరువు గొంతెండిపోయి ఇన్ని నీళ్లివ్వమని
ఆకాశానికి దోసిలెత్తి నా వయసొచ్చుంటుంది.

అవిటి బిచ్చగాడ్ని దాటుకుని వెళ్తున్నట్టు
కట్టపైన చూపులు దీనంగా కదిలిపోయేవి.

కరువు డేగ
నీటికన్ను పొడుచుకు తిన్న గుంతల ముఖంలో
అప్పుడప్పుడు ఆకాశం పెద్ద చెరువు
చెంచాడు తెప్ప చినుకుల తీర్థం పోసేది.
కొల్లేటి నుండి ఏ పక్షి దేవత ఎగిరొచ్చిందో
సెలైన్ పైపులా మూసీ కాలువ
మా చెరువుకు ఊపిరయ్యింది
హైదరాబాద్ కొండపై నల్లమబ్బు
ఎప్పుడు కాలు జారినా
మూసీలో పడి వడివడిగా దొర్లుకుంటూ

దాసరాజు రామారావు

# అమ్మాయి వెళుతోంది

నా ఇంటిని నా ఇష్టానికి వదిలేసి
సర్దిన తీరులో తన ఇష్టాన్ని ముద్దరేసి
కాలానికి నా ఎదురుచూపు లానించి
అమ్మాయి వెళుతోంది

కట్ చేస్తే

గుండెల మీద ఆడినప్పుడు
అ ఆ లు నేర్చుకోవాలన్నానేమో
వీధిలోకి ఉరికినప్పుడు
పట్టుకుపోయేటోడొస్తాడన్నానేమో
చంకనెక్కి, చందమామని చూపినప్పుడు
తెచ్చిస్తనని, మాట తప్పానేమో
ముద్దులొలకబోసినప్పుడు
మూట గట్టుకోవడం మరిచినానేమో

కట్ చేస్తే

రెండు జడలు వేసుకొన్నప్పుడు
పేరొందే కవయిత్రి కావాలని అని వుంటాను
అక్క చున్ని వేసుకొని గొడవ పడినప్పుడు

## నాళేశ్వరం శంకరం

# తొలి తెలుగు జీవనది

తెల్లవారుజామున
దేవున్ని మేల్కొల్పాలి గానీ
సోమనాథుని కవిత్వమైతే మనల్నే మేల్కొల్పుతుంది!
ఎలా నేర్చావు తండ్రీ
ఈ భావోద్వేగ భాషనీ
ఎలా నిర్వహించావు భాషోద్యమ యాగాన్ని
అక్షర సుగంధ లేపనాన్ని
ఎలా ప్రజల పారాణిని చేయగలిగావు
నీ సరికొత్త పద్యవిల్లంబుల్ని
పఠించిన ప్రతిసారి
లోలోని నా లోయలో డమరుకమై మారుమోగుతూనే వుంది!
నువ్వే లేకపోతే
మా పల్లె పదాలూ వెన్నెల వెలుగులూ
మా జాతి మనో నేత్రాలలో రూపు కట్టేవి కావు
ఓ నా పండితారాధ్యుడా!
ఏకంగా ఆనాటి ఉద్యమ నాయకుల్నే
కావ్య నాయకులుగా మలచిన ఆదికవి నీవే
ఉద్యమజాతి నేత్రధనుస్సువు నీవే
తొల్దొల్త పూరించిన అస్తిత్వ పాంచజన్యం నీదే!
ఛందస్సుకు రెండు కళ్ళుంటాయనీ
మూడో నేత్రం తెరిస్తే తప్ప

యాకూబ్

# కవిత్వంతో మాట ముచ్చట

నిన్ను కలిశాకే
నా మనో ఉద్యానవనంలో పూలు పూచాయి
సరస్సులోని కలువలు విప్పారాయి
దారినిండా పసుపు పూల ప్రేమగీతాల దొంతర

నీ జ్ఞాపకాల తెమ్మెర తాకగానే
దేహం జీవనకాంక్షలా మారి
కొత్త కాంతుల్ని వెదజల్లుతుంది

ఏ జన్మల అనుబంధమో
నీ సమక్షంలో తల్లిని చేరిన బిడ్డలా
ఉప్పొంగుతాను
నీ నిమిరే చేతుల మధ్య
ఆత్మవిశ్వాసంలా ఇమిడిపోతాను

నా నుంచి నువ్వు దృష్టి మరల్చినప్పుడల్లా
అలిగి భూమ్మీద ఏడ్పు గొంతుతో పొర్లాడుతాను
నా అలసటలో సేదతీర్చే నీ ఊహ
అమృతబిందువు కన్నా శ్రేష్ఠం!

వేముగంటి మురళీకృష్ణ

# ఆ కేఫ్ మూతవడ్డది

ముద్దుగుండే హెూటల్
మూసీ నదిల మెరిసే చంద్రుని లెక్క
మూలమలుపుల తళుక్కుమనేది
సూర్యుడు భూమిమీద కాలుపెట్టక మునుపే
బాయిలర్ వెలుతుర్ల చాయ్ పొగలు కక్కేది
రాత్రంత చెత్త ఊడ్చిన చీపురు కట్టలను పడేసి
వెచ్చవడుటోళ్ళు బల్దియా ఆడోళ్ళు
మసీద్‌ల నమాజ్ చేసి జానీమియా సీద ఈడికే నడిచేది
అమావాస్య చీకట్లను చీల్చుకొని పౌనా కోసం
ఖుద్దూస్ రిక్షని డెక్లాయించుకుంట వచ్చేది
కైచిప్పెడన్ని దుఃఖాలు
కచ్చకాయలన్ని సంతోషాలు
అదల్ బదల్ చేసుకునేటోల్లు గరీబ్ మనుషులు
మూడుకాళ్ళ కుర్చీల సాక్షిగా
బతుకులోని అన్ని రంగులు బుసబుస పొంగేవి
దావఖానల షెరీకైన ఫకీర్‌లకు
పప్పన్నం ఆలుకుర్మ ప్రాణమై కాపాడేదీ హెూటల్
బోనం దించిన సత్తయ్య,
పోతరాజు ఏషం గట్టిన మైసయ్య
ఎవ్వలికి కనవడకుండ ఉస్మానియా బిస్కట్లు తినేది
మూలకు నక్కి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ee+Nela+Vennela+Kayani**

* * *